بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

Full Text of Friday Sermon Hazrat Khalifatul Masih V, 02 Oct 2026 (Telugu)

# అల్లాహ్ తఆలాను నమ్ముకొనుట గురించి
# మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితం ఆధారంగా గొప్ప ఆదర్శం

హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 02.10.2026 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ. أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ.
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన ప్రారంభ జీవితం నుండి అల్లాహ్ తఆలా కృప, ఆయనతో అల్లాహ్ చూపిన దయ, ఆయనకు అల్లాహ్ తఆలాపై ఉన్న నమ్మకం గురించి పేర్కొంటూ ఇలా అన్నారు: ముప్పై సంవత్సరాల క్రితం నా తండ్రి గారు తన జీవిత చివరి దశలో అనారోగ్యానికి గురయ్యారు, అందులోనే ఆయన మరణం నిర్దేశించ బడింది. ఆ రోజు మధ్యాహ్నం وَالسَّمَاۤءِ وَالطَّارِقِ అని దైవవాణి అందినది. అనగా ఆకాశం సాక్షిగా మరియు సూర్యాస్తమయ సమయంలో సంభవించే ఆ ప్రమాదం సాక్షిగా. అదే సమయంలో ఇది ఆయన మరణానికి సంకేతమని నా హృదయంలో వేయబడింది. ఇది నిజానికి అల్లాహ్ తఆలా తరపున అందించబడిన ఓదార్పు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంకా ఇలా పేర్కొన్నారు: నాకు ఈ వార్త తెలియజేయబడినప్పుడు నాకు కొంత దుఃఖం కలిగింది. ఆయన జీవితకాలంలో ప్రభుత్వ పరంగా కొన్ని హక్కులు లభించేవి, దీనివల్ల ఇప్పుడు మాకు కష్టరోజులు ఎదురవుతాయేమో అనే భయం హృదయంలో కలిగింది. సరిగ్గా అదే సమయంలో అరనిద్ర స్థితిలో اَلَيْسَ اللّٰهُ بِكَافٍ عَبْدَهٗ అనగా దేవుడు తన దాసునికి చాలు కదా? అని దైవవాణి అందినది. ఈ దివ్యబోధతో హృదయం ఎంతో ధైర్యాన్ని పుంజుకుంది. తీవ్రమైన వేదన కలిగించే గాయంపై పూసిన ఔషధం ఉపశమనం ఇచ్చినట్లుగా అయింది. దైవవాణికి హృదయానికి ఊరట ఇచ్చే ప్రత్యేకమైన గుణం ఉందనేది పలుమార్లు రుజువైంది. అంటే అల్లాహ్ తమకు చాలు అని, ఏ విషయానికీ చింతించాల్సిన అవసరం లేదని ఆయనకు పరిపూర్ణ నమ్మకం ఉండేది.

ఆయన (అ) ఇట్లనిరి. నాకు ఈ దైవవాణి కాగానే, అల్లాహ్ నన్ను వృధా చేయడని వెంటనే గ్రహించాను. అప్పుడు నేను ఖాదియాన్ నివాసియైన మలావమల్ అనే ఒక హిందూ ఖత్రీకి ఈ దైవవాణి రాసిచ్చి, ఈ పూర్వాపరాలన్నీ అతనికి వివరించాను. అమృతసర్ లో ముహమ్మద్ షరీఫ్ కలానూరీ గారి ద్వారా ఏదైనా ఒక రాయిపై ఈ వాక్యాన్ని చెక్కించి, ఉంగరం, ముద్ర తయారు చేయించి తీసుకురావడానికి వెంటనే అతన్ని అక్కడికి పంపాను. ఈ హిందువును మరియు మౌల్వీ ముహమ్మద్ షరీఫ్ గారిని ఈ విషయానికి సాక్షులుగా చేయడానికి నేను ఈ ఏర్పాట్లు చేశాను. అట్లే మౌల్వీ గారి ద్వారా ఐదు రూపాయల ఖర్చుతో ఆ ఉంగరం తయారై నా వద్దకు చేరింది. అది ఇప్పటికీ నా వద్దే ఉంది. హుజూరె అన్వర్ దీనిపై స్పందిస్తూ: అల్లాహ్ కృపతో అది ఇప్పటికీ కొనసాగుతూనే ఉందని తెలిపారు.

హుజూర్ ఇలా వివరించారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి అల్లాహ్‌పై ఉన్న గట్టి నమ్మకం, ఆయన సత్యనిష్ఠను అహ్మదియేతరులు కూడా అంగీకరించేవారు. మలిక్ సలాహుద్దీన్ గారు ఒక సంఘటనను చెప్తూ ఇలా పేర్కొన్నారు: ఒక సభలో ఒక వ్యక్తి హజ్రత్ (అ) గారిని వ్యతిరేకిస్తూ మాట్లాడటం ప్రారంభించాడు. అప్పుడు అక్కడ ఉన్న మౌల్వీ ఫజల్ దీన్ గారు ఈయన ఒక అహ్మదియేతర న్యాయవాది, అలాగే హత్యాయత్నం కేసులో హజ్రత్ గారి తరపున వాదించిన న్యాయవాది ఎంతో ఆవేశంగా కల్పించుకుని ఇలా అన్నారు: నేను మిర్జా గారి గొప్ప వ్యక్తిత్వాన్ని, ఉత్తమ చరిత్రను ఎంతగానో గౌరవిస్తాను. నేను ఎందరో సజ్జనులైన పెద్ద మనుషులను చూశాను. లీగల్ సలహాలు పొందాక వారు తమ వాంగ్మూలాలను మార్చేస్తుంటారు. కానీ సత్యం అనే స్థానం నుండి ఒక్క అడుగు కూడా పక్కకు వేయని ఏకైక వ్యక్తిగా నేను మిర్జా గారిని మాత్రమే చూశాను. మార్టిన్ క్లార్క్ కేసులో నేను ఒక లీగల్ స్టేట్‌మెంట్‌ను ప్రతిపాదించి, నిందితుడి కోర్టు వాంగ్మూలం ప్రమాణ పూర్వకమైనది కాదు కాబట్టి ఇలా చెప్పవచ్చని అన్నాను. కానీ మిర్జా గారు ఆ డ్రాఫ్ట్ చదివి: దీనిలో అసత్యం ఉ ందే! నిందితుడు అబద్ధం చెప్పడానికి దేవుడు అనుమతించలేదు కదా అన్నారు. నేను మీరు తెలిసి తెలిసి ఎందుకు మిమ్మల్ని మీరు ప్రమాదంలోకి నెట్టుకుంటారు? అని హెచ్చరించాను. దానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్పందిస్తూ: నేను ఈ లీగల్ స్టేట్‌మెంట్ ఇచ్చి అనుచిత ప్రయోజనం పొందడం కోసం నా దేవున్ని అసంతృప్తి పరచాలా? ఏమి జరిగినా సరే, అది అసంభవమని స్పష్టం చేశారు. ఆ న్యాయవాది ఇంకా ఇలా అన్నారు: ఆయన (అ) నాతో ఇట్లన్నారు: మీ న్యాయవాదం వల్ల నాకు ప్రయోజనం కలుగుతుందని నేను ఊహించను కూడా లేదు. నా నమ్మకమంతా నా హృదయాన్ని చూస్తున్న ఆ దేవుడిపైనే ఉంది, నేను అతనిపైనే భారం వేస్తున్నాను. నా ఈ నిజాయితీతో కూడిన వాంగ్మూలం మీరు సిద్ధం చేసిన లీగల్ స్టేట్‌మెంట్ కంటే ఎంతో ప్రభావవంతంగా ఉంటుంది. నాకు శిక్ష పడినా సరే, నేను దేవుడి ఆజ్ఞను ఉల్లంఘించలేదనే సంతోషం నాకుంటుంది. ఆశ్చర్యకరమైన విషయమేమి టంటే, ఆ కేసులో ఆయన నిర్దోషిగా విడుదలయ్యారు. న్యాయవాదం అనేది కేవలం ఒక లౌకిక సాధనం మాత్రమే, కానీ అసలైన నమ్మకం అల్లాహ్ తఆలాపైనే ఉ ండాలని ఆయన బోధించారు. ఈ సంఘటన ద్వారా అహ్మదియేతరులు కూడా ఆయన సత్యనిష్ఠకు ప్రభావితులు కాకుండా ఉండలేకపోయారు.

హుజూరె అన్వర్ ఇలా వివరించారు: హజ్రత్ ముఫ్తీ మహమ్మద్ సాదిక్ రజియల్లాహు అన్హు తెలిపిన దాని ప్రకారం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలామ్ ఇట్లన్నారు: నేటికాలపు ప్రజల దృష్టిలో నాగరికత అంటే ప్రపంచంలో నే మునిగిపోయి, దేవున్ని మరచిపోవడం మరియు బాహ్య సాధన సంపత్తులను పూజించడంలో నిమగ్నం కావడం. కానీ అల్లాహ్ తఆలా దృష్టిలో నిజమైన నాగరికత అంటే అల్లాహ్ తఆలాపై పరిపూర్ణ నమ్మకాన్ని కలిగి ఉండటం మరియు హృదయానికి సత్యమైన పవిత్రత సిద్ధించడం.

హుజూరె అన్వర్ ఇట్లన్నారు: ఒక సభలో కొన్ని వ్యాధుల గురించిన ప్రస్తావన వచ్చింది. అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలామ్ ఇట్లన్నారు: వ్యాధుల నుండి దుఆ ద్వారా లభించే స్వస్థత విషయంలో నా విశ్వాసం ఎంతటిదంటే నా హృదయంలో దానిపై ఉన్న నమ్మకాన్ని నేను మాటల్లో పూర్తిగా వ్యక్తపరచలేను. వైద్యుడు ఒక పరిమితి వరకు మాత్రమే వెళ్లగలడు. ఆ తర్వాత అతడు ఆగిపోయి నిరాశ చెందుతాడు. కానీ అల్లాహ్ తఆలా ప్రార్థన ద్వారా దారిని సుగమం చేస్తాడు. మానవులు నిర్ణయించుకున్న హద్దులను దాటి ఆశ చిగురిస్తుంది, అలాగే అల్లాహ్ తఆలా ఉనికిని గుర్తించడం ప్రారంభమవుతుంది. ప్రపంచంలోని వైద్యులందరూ నిరాశ చెంది, మరణం ఖాయమని తీర్పు ఇచ్చినా సరే తగినంత శ్రద్ధ, ఏకాగ్రతతో ప్రార్థించినట్లయితే ఆ ప్రార్థన అంగీకరించబడి స్వస్థత లభిస్తుంది. ఇదే మా ధర్మం, విశ్వాసం. ఈ విషయాన్ని స్పష్టం చేస్తూ, నేటికీ

ఎంతోమంది ప్రజలు వైద్యులు ఇక ఏమీ చేయలేమని చేతులెత్తేశారని రాసే ఉత్తరాల కు అల్లాహ్ తఆలా ప్రార్థనల ద్వారానే నూతన మార్గాలను చూపిస్తున్నారని హుజూరె అన్వర్ పేర్కొన్నారు.

హుజూరె అన్వర్ ఇట్లన్నారు. హజ్రత్ మౌల్వీ అబ్దుల్ కరీమ్ సియాల్కోటీ (రజి) అనారోగ్య సమయాన్ని ప్రస్తావిస్తూ, షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫానీ (రజి) హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గట్టి విశ్వాస శైలిని ఈ విధంగా వర్ణించారు: మౌల్వీ గారి అనారోగ్య సమయంలో హజ్రత్ అలైహిస్సలాం తమ అత్యున్నత ప్రేమ, ఆత్మత్యాగం, అల్లాహ్ తఆలాపై పరిపూర్ణమైన నమ్మకం, భరోసాల అద్భుతమైన నిదర్శనాన్ని చూపించారు. వివేకం, అంతర్దృష్టి ఉన్నవారికి హజ్రత్ గారి దైవ అవతారాన్ని, అల్లాహ్ తఆలాతో ఆయనకున్న సత్యమైన సంబంధాన్ని నిరూపించడానికి ఈ ఒక్క సంఘటన ఎంతగానో సరిపోతుంది. ఈనాడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తమ నమూనాను, ఆదర్శాన్ని ఈ సమాజంలో చూడాలనుకునే వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తప్ప ఈ ప్రపంచంలో మరొకరు కనపడరు.

హుజూరె అన్వర్ ఇట్లన్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలామ్ ఆఖరి క్షణం వరకు ప్రార్థిస్తూనే ఉండేవారు, కానీ ఎప్పుడైతే సమయం ఆసన్నమైందో, అప్పుడు పూర్తిగా అల్లాహ్ ఇష్టానికి తలవంచి అంగీకరించారు. ఆయన (అ) ఇంకా ఇట్లన్నారు. అల్లాహ్ తఆలా నిర్దేశించిన లౌకిక సాధన సంపత్తులను ఎంతవరకు వీలైతే అంతవరకు సమకూర్చుకోవడం, ఆ తర్వాత అల్లాహ్! ఈ పని ముగింపును నీవే శుభప్రదంగా చేయి అని పూర్తిగా ప్రార్థనలో నిమగ్నం కావడమే అల్లాహ్ పై నమ్మకం అనిపించుకుంటుంది. ఈ లౌకిక వనరులను కూడా తలక్రిందులు చేయగల వందలాది ఆపదలు, కష్టాలు ఉన్నాయి. కావున ఆ విపత్తుల బారి నుండి కాపాడుతూ మనల్ని గమ్యస్థానానికి చేర్చేవాడు ఆ దేవుడే.

హుజూరె అన్వర్ మాట్లాడుతూ హజ్రత్ సయ్యద్ జైనుల్ ఆబిదీన్ షా (రజి) ఈ క్రింది విషయాన్ని ఉటంకించారు: ఆ ప్రాంతంలో ఎప్పుడైతే ప్లేగు వ్యాధి వ్యాపించడం ప్రారంభమయ్యేదో, అప్పుడే హజ్రత్ (అ) గారు తమ ఇంటిని శుభ్రం చేయమని ఆదేశించేవారు, బోర్డింగ్ హౌస్‌ను శుభ్రం చేయించేవారు, అందరూ తమ ఇళ్లలో ఫినైల్ ఉపయోగించాలని, అలాగే పొగ పెట్టాలని మిత్రులందరికీ సూచించేవారు. లౌకిక సాధనాలను ఉపయోగించడం కూడా అల్లాహ్ తఆలా ప్రసాదించిన కృతజ్ఞతా భావమేనని, సాధనాలను పూర్తిగా త్యజించడం దైవ ధర్మానికి  వ్యతిరేకమని ఆయన పేర్కొన్నారు. దైవభరోసా అసలు స్థానం దీని తర్వాతే వస్తుంది. సాధనాల వెనుక అసలు పనిచేస్తున్న అల్లాహ్ తఆలా హస్తాన్ని చూడటమే నిజమైన జ్ఞానం.

హుజూరె అన్వర్ ఇట్లన్నారు. దైవసామీప్యం పొందిన పుణ్యాత్ముల నమ్మకపు శైలి ఎంతో అద్భుతంగా ఉంటుంది. ఒకవైపు వారు లౌకిక సాధనాలను ఎంతగా ఉపయోగిస్తారంటే లౌకికవాది ఒకడు వారి నమ్మకమంతా ఆ సాధనాలపైనే ఉందేమోనని భావిస్తాడు. కానీ మరొకవైపు, ఆ సాధనాల అవసరమే లేనట్లుగా వాటిని త్యజిస్తారు. నమ్మకపు ఈ వినూత్న శైలి మనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి పవిత్ర జీవితంలో స్పష్టంగా కనిపిస్తుంది. హుజూరె అన్వర్ ప్రస్తావిస్తూ, హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) తెలిపిన సంఘటనను ఇలా వివరించారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలామ్ పరమపదించడానికి రెండుమూడేళ్ల ముందు ఆయన తీవ్రమైన దగ్గుతో బాధపడ్డారు. ఆ సమయంలో నా వయస్సు సుమారు 17 సంవత్సరాలు. ఆయనకు మందులు ఇచ్చే బాధ్యత నాపై ఉండేది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్అవ్వల్ (రజి) సూచించిన మందులతో పాటు ఇతర ఔషధాలు కూడా వాడేవారం, కానీ దగ్గు తీవ్రత పెరుగుతూనే పోయింది. ఆ కాలం లో అబ్దుల్ హకీమ్ అనే ఒక ధర్మభ్రష్టుడు హజ్రత్ వారి దగ్గు బాధ గురించి చదివి ఆయన (నఊజుబిల్లాహ్) క్షయ వ్యాధి (టిబీ)కి గురై మరణిస్తారని రాశాడు. అందువల్ల ఆ వ్యతిరేకికి తప్పుడు సంతోషాన్ని పంచుకోవడానికి ఎలాంటి అవకాశం

దొరకకూడదని నేను (వైద్యంలో) ఎంతో జాగ్రత్తలు వహించేవాడిని. హుజూరె అన్వర్ ఈ ఉదంతాన్ని వివరిస్తూ ఇలా అన్నారు: కొన్నిసార్లు దగ్గు ఎంత తీవ్రంగా వచ్చేదంటే, ఊపిరి ఆగిపోతుందేమో అనిపించేది. అటువంటి పరిస్థితిలో బయటి నుండి ఒక మిత్రుడు వచ్చి బహుమతిగా పండ్లను తీసుకువచ్చారు. నేను వాటిని హజ్రత్ (అ) ముందు ఉంచి, వారు వాటిని తెచ్చారని మనవి చేశాను. అది చూసి హజ్రత్ (అ) వారికి జజాకుముల్లాహ్ అని చెప్పండి అన్నారు. ఆ పండ్లలో నుండి ఒక అరటిపండును తీసుకున్నారు. బహుశా నాకు ఒక పాఠం నేర్పడానికి కావొచ్చు, ఆయన నన్ను ఉద్దేశించి. దగ్గు ఉన్నప్పుడు దీనిని తింటే ఏమవుతుంది? అని అడిగారు. దానికి నేను ఇది మంచిది కాదు (దగ్గును పెంచుతుంది) అన్నాను. అప్పుడు ఆయన చిరునవ్వు నవ్వి, ఆ అరటిపండును వలచి తినడం ప్రారంభించారు. నేను మళ్లీ: దగ్గు చాలా తీవ్రంగా ఉంది, ఈ సమయంలో ఇది మంచిది కాదని అన్నాను. ఆయన చిరునవ్వుతో దానిని వలచి తింటూనే ఉన్నారు. నేను అమాయకత్వంతో మళ్లీ పట్టుపట్టి: అస్సలు తినకూడదు అన్నాను. అప్పుడు ఆయన ఇలా అన్నారు: నాకు ఇప్పుడే దైవవాణి అందినది: దగ్గు తగ్గిపోయింది! వాస్తవానికి అప్పటి వరకు ఎలాంటి మందు ఉపయోగించలేదు, అయినా సరే దగ్గు పూర్తిగా తగ్గిపోయింది. ఇది పూర్తిగా దైవ మహిమ వల్లనే జరిగింది. ఆ సమయం నుండి దగ్గు అలానే తగ్గిపోయింది, అసలు ఏ ఔషధం వాడలేదు, పత్యం కూడా చేయలేదు; పత్యం పాటించనప్పటికీ దగ్గు నయమైంది. అంతకుముందు ఒక నెల రోజుల పాటు వైద్య చికిత్స జరిగినా దగ్గు తగ్గలేదు, కానీ ఇది దైవ అనుగ్రహం. సాధారణంగా వ్యతిరేక పద్ధతులు పాటిస్తే రోగాలు పెరుగుతాయి, మందులతో ఆరోగ్యం కుదుటపడుతుంది; కానీ అల్లాహ్ తఆలా తాను తలచుకుంటే విషయాలలో జోక్యం చేసుకుంటాడు. మనిషి అల్లాహ్ సన్నిధికి వెళ్లి: నేను నా స్వంత స్వేచ్ఛను కోరుకోవడం లేదు, నా పరిస్థితులతో విసిగిపోయాను, దయచేసి నువ్వే నా వ్యవహారాలలో జోక్యం చేసుకోండని వేడుకోవాలనే ఉద్దేశం తోనే అల్లాహ్ తఆలా ప్రార్థన అనే ఆయుధాన్ని మానవునికి నేర్పించాడు. ఎప్పుడైతే ఒక దాసుడు అల్లాహ్ తఆలాపై పరిపూర్ణమైన నమ్మకం ఉంచుతాడో, అప్పుడు అల్లాహ్ తఆలా కూడా అతని వ్యవహారాలలో జోక్యం చేసుకుంటాడని తాము కోరుకున్నట్లుగా సహాయం చేస్తాడని దీని ద్వారా రుజువవుతుంది.

జుమా ప్రసంగ ముగింపులో హుజూరె అన్వర్ ఇటీవలే 76 సంవత్సరాల వయస్సులో పరమపదించిన పశ్చిమ బెంగాల్ (భారతదేశం) నివాసి అయిన గౌ!! అతావుర్రహ్మాన్ గారి సేవలను కొనియాడుతూ ప్రశంసించారు. వారు ఒక మూసీ. మృతుని కుటుంబంలో భార్యతో పాటు ఒక కుమార్తె మరియు ముగ్గురు కుమారులు ఉన్నారు. కుమారులలో ఒకరైన ముఫీజుర్రహ్మాన్ గారు బోస్నియాలో సంస్థ ముబల్లిఘ్ గా సేవలందిస్తున్నారు; మరొక కుమారుడు షా నూర్ గారు భారత దేశంలో ముఅల్లిమ్ గా ఉన్నారు. అల్లుడు సాబిర్ అలీ గారు కూడా సంస్థ ముబల్లిఘ్ గా సేవలందిస్తున్నారు. అలాగే హుజూరె అన్వర్ రెండవ వ్యక్తిగా ఇండోనేషియాకు చెందిన దివంగతురాలు శ్రీమతి ఖదీజా సిద్దిఖా కొంటూ గారి, మూడవ ప్రస్తావన ఇండోనేషియాకు చెందిన గౌ!! అబ్దుల్ జలీల్ గారి సద్గుణాలను ప్రస్తావించి హుజూరె అన్వర్ మృతుల ఆత్మల శాంతి కొరకు దుఆ చేస్తూ పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివిస్తానని ప్రకటించారు.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّاٰتِ اَعْمَالِنَا۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ۔ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِى الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔